# ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి ఫొటోకు ఎమ్మెల్యే నివాళి



నర్సాపూర్, అక్టోబర్ 5: రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి, కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి ఇటీవల మృతిచెందా డు. విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎ మ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ కొండాపూర్‌లోని వారి స్వగృహానికి వెళ్లి పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యేతో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్, భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలివేరు వీరేశం, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి బ్యాగరి బాలరాజు ఉన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుతో అధిక దిగుబడులు



ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పిస్తున్న ఉద్యానవన జిల్లా అధికారిప్రతాప్ సింగ్

రామాయంపేట, అక్టోబర్ 5: దీర్ఘకాలికంగా ఆదాయాన్ని పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలని జిల్లా ఉద్యాన వనశాఖ అధికారి ప్రతాప్‌సింగ్ అన్నారు. శనివారం రామాయంపేట రైతువేదికలో రైతులకు ఉద్యానవన పంటలపై వివరించారు. ఆయిల్ పామ్ సాగుతో చాలా లాభాలుంటాయన్నారు. వరి, మొక్కజొన్న ఇతర ఆరుతడి పంటలకు కోతులు, వన్యమృగాలు, అడవి పందుల బాధలు ఉంటాయని, ఆయిల్ పామ్ పటలకు ఏ ఇబ్బందులు ఉండవన్నారు. ఆయిల్ పామ్ తోటలు జిల్లా వ్యాప్తంగా రెండువేలకుపైనే ఉన్నాయన్నారు. జిల్లాలో 78 మంది రైతులు 336 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటలు సాగుచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో రామాయంపేట, నిజాంపేట ఏవోలు రాజ్‌నారాయణ, సోమలింగారెడ్డి, కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని నక్క మృతి



నక్కకు చికిత్స చేస్తున్న ఏడీ

నర్సాపూర్, అక్టోబర్ 5: గుర్తుతెలియని వాహనం ఢీకొని నక్క మృతి చెందిన ఘటన మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ సమీపంలోని రహదారిపై జరిగింది. డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సిద్ధిరాంసింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గొల్లపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల మధ్య ఓ నక్క రహదారిపైకి వేగంగా రావడంతో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో నక్కకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అటవీ సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది అక్కడికి చేరుకుని నక్కను వెటర్నరీ దవాఖానకు తీసుకెళ్లారు. వెటర్నరీ ఏడీ జనార్దన్‌రావు నక్కకు చికిత్స చేసినా ఫలితంలేదు. నక్క మృతి చెందింది. పోస్టుమార్టం నిర్వహించి అర్బన్ పార్కులో దహనంచేశారు. అటవీ ప్రాంతాల్లో నక్కలు అరుదుగా ఉన్నాయని ఆయన తెలిపారు. రోడ్డుపై వాహనదారులు జాగ్రత్త లు వహించాలని సూచించారు.

# నేటి నుంచి రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 5: పాఠశాల క్రీడా సమాఖ్య మెదక్ జిల్లా ఆధ్వర్యంలో 68వ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ (అండర్-17 బాలికలు) టోర్నీని ఈనెల 6, 7, 8వ తేదీల్లో జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియం, వెస్లీ స్కూల్ మైదానంలో నిర్వహిస్తున్నట్లు డీఈవో రాధాకిషన్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి రమేశ్ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుంచి ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటారన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ పోటీలకు క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లతో కలిపి మొత్తం 250 మంది వరకు రావచ్చని తెలిపారు. వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. క్రీడల నిర్వహణకు వ్యాయమ ఉపాధ్యాయులతో పలు కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు క్రీడలను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.

# గ్రామస్తుల సేవలోనే వాటర్ వర్కర్లుండాలి



రామాయంపేట: వాటర్ వర్కర్లకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న డీఈఈ పల్లవి

రామాయంపేట, అక్టోబర్5: వాటర్ వర్కర్లు ప్రజా సేవలోనే ఉండాలని జిల్లా డివిజనల్ ఈఈ పల్లవి అన్నారు. శనివారం ఉమ్మడి రామాయంపేట మండలంలోని వాటర్‌మెన్లశిక్షణా శిబిరం ముగింపు సమావేశంలో ఆమె మాట్లాడారు. శిక్షణ, పనుల్లో ప్రతిభ కబర్చిన వాటర్‌మెన్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. శిక్షణలో ప్లంబింగ్, మోటర్, వాటర్ క్వాలిటీ, పంపుసెట్ల రిపేర్ నేర్పినట్లు తెలిపారు. డీఈఈతో ఏఈఈ కిరణ్‌కుమార్ ఉన్నారు.

**చిన్నశంకరంపేటలో..**

చిన్నశంకరంపేట, అక్టోబర్ 5:మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వాటర్ మెన్ల శిక్షణా శిబిరం ముసిగిందని ఎంపీడీవో దామోదర్ తెలిపారు. శిక్షణలో సింగిల్, త్రిఫేజ్ స్టార్టర్లు, చేతి పంపుల మరమ్మతులు, పగిలిన నీటి పైపును అతికించుట నేర్చుకున్నట్లు తెలిపారు.

# ఎస్‌వీఆర్ గ్యాస్ డీలర్‌కు నోటీసులు

వెల్దుర్తి, అక్టోబర్ 5: నిండు గ్యాస్ సిలిండర్ నుంచి గ్యాస్ రీఫిల్ చేస్తూ పట్టుబడిన ఘటనలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు డీలర్ శ్రీనివాస్‌రెడ్డికి నోటీసులు అందజేశారు. ఈ నెల 24న మండలంలోని దామరంచ గ్రామంలో జరిగిన ఘటనపై సివిల్ సప్లై ఉప తహసీల్దార్ ప్రణీతారెడ్డి గ్రామంలో విచారణ చేపట్టారు. గ్రామస్తులు ఎస్‌వీఆర్ గ్యాస్ ఏజెన్సీపై ఫిర్యాదులు చేశారు. గుతుందని లిఖిత పూర్వకంగా వినియోగదారులు ఫిర్యాదు చేశారు. విచారణ నివేదికను ప్రణీతారెడ్డి ఉన్నతాధికారులు అందజేశారు. ఈనెల 18న సాక్ష్యాలతో హజరై వివరణ సమర్పించాలని అధికారులు ఇచ్చిన నోటీసులో పేర్కొన్నారు.

# రైస్ మిల్లు వేలం రద్దు

కొల్చారం, అక్టోబర్ 5: రెవెన్యూ బకాయిల రికవరీ కింద మండలంలోని వరిగుంతం గ్రామంలో సీతారామాంజనేయ రైస్‌మిల్ ను సెప్టెంబర్ 14న వేలంలో విక్రయించారు. ఈ వేలాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ రద్దు చేసినట్లు తహసీల్దార్ గఫర్ మియా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫారమ్-7 ద్వారా నోటీసులు ఇచ్చి, తిరిగి వేలం పాట నిర్వహిస్తామని తహసీల్దార్ గఫర్‌మియా తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

WANTED PLOTS

★ హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## రాజీతో ఇరుపక్షాలకు న్యాయం

మెదక్ అర్బన్, అక్టోబర్ 5: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ లక్ష్మీశారద ఆధ్వర్యంలో జిల్లా న్యాయస్థానముల సముదాయంలో శనివారం స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించారు. నర్సాపూర్ మండలం మాదాపూర్‌కు సంబంధించిన సివిల్ కేసులో ఇరుపక్షాల వారిని రాజీ కుదుర్చారు. ఇరుపక్షాల న్యాయవాదు లు పోచయ్య, సుభాష్ చంద్రగౌడ్, కిరణ్‌రాజ్, బెంచ్ మెంబర్ దుర్గారెడ్డి పాల్గొన్నారు.

## సిబ్బందికి బట్టల పంపిణీ

శివ్వంపేట, అక్టోబర్ 5: మండలంలోని చిన్నగొట్టిముక్ల పంచాయతీలో చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ సొంత ఖర్చులతో సిబ్బందికి నూతన వస్త్రాలు బహుకరించారు. ఆయన వెంట విక్రమ్, డాక్టర్ మహేశ్, హర్యా నాయక్, ఆలయ సిబ్బంది ఉన్నారు.



పెద్దశంకరంపేట: గంగపుత్రయూత్ సభ్యుల పూజలు



చిన్నశంకరంపేట, కొర్విపల్లిలో అమ్మవారు



చిలిపిచెడ్: సోమక్కపేటలో పూజ చేస్తున్న యువకులు



పాపన్నపేట: అమ్మవారిని దర్శించుకున్న మెదక్ జూనియర్ జడ్జి రీటాలాల్ చందు

# అన్నపూర్ణ దేవీగా అమ్మవారి దర్శనం



అనపూర్ణ దేవీగా



వెల్దుర్తి: మన్నెవారి జలాల్‌పూర్‌లో



పాపన్నపేట:గోకుల్‌షెడ్‌లో చంద్రఘంటాదేవి



మెదక్‌రూరల్: మచవరంలో పూజలు చేస్తున్న భక్తులు

జిల్లావ్యాప్తంగా దేవీ శరన్నవ రాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం మూడో రోజ చంద్రఘంటాదేవి (అన్నపూర్ణామాత) గా భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారికి అభిషేకం, అర్చన, హోమం నిర్వహించారు. వేద పండితులు హోమం చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఏడుపాయల్లో వనదుర్గామాతను మెదక్ జూనియర్ జడ్జి రీటాలాల్ చందు సకుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పురో హితుడు సనాతన శర్మ, ఆలయ పూజారులు శంకర్‌శర్మ తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని గోకుల్‌షెడ్డులో దర్శించుకుని కుంకుమార్చనలు చేశారు.

- న్యూస్‌నెట్‌వర్క్, మెదక్, అక్టోబర్ 5

# ఒక్కేసి పువ్వేసి సందమామ

మహిళలు, యువతులు, చిన్నారులు అందరూ కలిసి తీరొక్క పువ్వులతో బతుకమ్మలు పేర్చి, వాటన్నింటిని ఒక చోటకు చేర్చారు. ప్రధాన వీధుల్లో బతుకమ్మలు పెట్టి ఆడిపాడారు. ఒక్కేసి పువ్వేసి సందమామా ఒక్కొక్క పువ్వేసి సందమామ అంటూ పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఆ తర్వాత బతుకమ్మలను చెరువుల్లో, స్థానిక నీటి వనరుల్లో నిమజ్జనం చేశారు. మెదక్, రామాయంపేట, చిన్నశంకరంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, నర్సాపూర్‌లోని ఎల్లంకి, విష్ణు పార్మసీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. చిన్నశంకరంపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో బతుకమ్మ పాటలు పాడించారు.

- న్యూస్‌నెట్‌వర్క్, మెదక్, అక్టోబర్ 5



చిలిపిచెడ్: చండూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



రామాయంపేట: ప్రభుత్వ కళాశాలలో



నర్సాపూర్: విష్ణు ఫార్మసీ కళాశాలలో ..



మెదక్ మున్సిపాలిటీ: బతుకమ్మ ఆడుతున్న యువత



చిన్నశంకరంపేట: బతుకమ్మ సంబురాల్లో చిన్నారులు



శివ్వంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



రామాయంపేట మహంకాళి ఆలయంలో

# సజీవ దహనం కేసు నిందితులకు రిమాండ్

- ఆరుగురు నిందితులకు రిమాండ్
- ఆరు గంటల్లోనే పోలీసుల అదుపులో నిందితులు
- సజీవ దహనం చేయడం దారుణం
- జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర యూనిట్ కమిటీ అధ్యక్షుడు రాజేశ్వర్




మహిళ సజీవ దహనం కేసులో ఆరుగురు నిందితులను ప్రవేశపెట్టిన పోలీసులు

రామాయంపేట, అక్టోబర్ 5: మహిళ సజీవ దహనం కేసులో నిందితులను ఆరు గంటల్లోనే రామాయంపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం మండలంలోని కాట్రియాల గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు వ్యక్తిగత కక్షలతో పక్కనే ఉంటున్న డ్యాగల మత్తవ్వ(45)ను బాణామతి చేస్తున్నదనే నెపంతో కర్రలతో దాడిచేసి పెట్రోల్ పోసి నిప్పంటించారు. సీఐ వెంకటరాజగౌడ్, ఎస్సై.బాలరాజు తమ సిబ్బందితో ఆరుగంటల్లో నిందితులను పట్టుకున్నా రు. మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు ఆరుగురిని రిమాండ్‌కు తరలించారు.

**అనుమానమే పెనుభూతమై**

ఓ అమాయక మహిళను కొంతమంది కావాలనే ఇంట్లో నుంచి బయటకు తీసుకొచ్చి కర్రలతో కొట్టి పెట్రోల్ పోసి నిప్పంటించి సజీవ దహనం చేయడం దారుణమని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు చెలిమెల రాజేశ్వర్ అన్నారు. విషయం తెలుసుకున్న బృందం కాట్రియాల గ్రామానికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. మృతురాలు మత్తవ్వపై విచక్షణా రహితంగా ఓ కుటుంబం దాడి చేస్తుంటే చూస్తూ ఎలా ఊరుకున్నారని ప్రశ్నించారు. ఈ మూఢనమ్మకాల బారి నుంచి బయటకు రావాలని సూచించారు. మృతురాలితో బాటు ఆమె పిల్లలపై కర్రలతో బాదుతుంటే ఎలా ఊరుకున్నారని గ్రామస్తులను ప్రశ్నించారు. రాత్రి చుట్టూరా 300 మంది డాబాలపై చూ స్తూ ఉండగా ఇంత దారుణం జరుగుతుంటే సభ్య సమా జం తలదించుకునేలా చేశారని, మానవత్వం లేదా అంటూ గ్రామస్తులపై మండిపడ్డారు. మృతురాలిపై దాడికి పాల్పడిన నిందితులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. తూప్రాన్ డీఎస్పీ, రామాయంపేట పోలీసులు వెంటనే కాట్రియాల గ్రామానికి రావడం హర్షించదగ్గ విషయమన్నారు. పోలీసులు రాకుంటే వారి కుటుంబాన్ని చంపేసేవారని, ఇప్పటికైనా గ్రామస్తులకు జ్ఞానోదయం కావాలన్నారు. కమిటీలో పద్మ, నవీన్, వినోద్ తదితరులు ఉన్నారు.

# సమర్థవంతంగా కుటుంబ డిజిటల్ కార్డుల సర్వే

## – సీఎంవో కార్యాలయ ప్రత్యేక అధికారి సంగీత



సర్వేను పర్యవేక్షిస్తున్న ప్రత్యేక అధికారి సంగీత

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 5: జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన కుటుంబ డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియ సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని సీఎంవో కార్యాలయ ప్రత్యేక అధికారి సంగీత తెలిపారు. శనివారం మెదక్ మున్సిపాలిటీలోని 20వ వార్డులో డిజిటల్ హెల్త్ కార్డు సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే ఈనెల 7 వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర వివరాలు సేకరించి, నమోదు చేయాలని సూచించారు. గ్రామాల్లో సర్వే తుది దశకు చేరుకున్నదన్నారు. సర్వేకు సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆమె వెంట మెదక్ ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ తదితరులు ఉన్నారు.

**ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే దాదాపు పూర్తి**

నర్సాపూర్, అక్టోబర్ 5: ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే గొల్లపల్లి, నర్సాపూర్ మున్సిపాలిటీలోని 8వ వార్డులో దాదాపు పూర్తి కావచ్చిందని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. సర్వే టీమ్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎవరైనా సర్వే సమయంలో ఇంటి దగ్గర లేకుంటే వారికి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మధులత, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణరావు పాల్గొన్నారు.

# కోతుల బెడద నివారణకు సహకారం



కోతులను ప్రత్యేక వాహనంలో తరలిస్తున్న సిబ్బంది

శివ్వంపేట, అక్టోబర్ 5: శివ్వంపేటలో కోతు ల బెడద నివారణకు సహాయ సహకారాలు అందిస్తానని మాజీ సర్పంచ్ పులి మామిడి ప్రవంతి నవీన్‌గుప్తా అన్నారు. శనివారం తన తల్లి దండ్రులు స్వర్గీయ అంజమ్మ – మల్లేశం గుప్తా జ్ఞాపకార్థం రూ.2.50 లక్షలతో తయా రు చేయించిన కోతులు పట్టే వాహనాన్ని ప్రారంభించారు. గ్రామంలో సంచరిస్తున్న కోతులను పట్టి వాహనంలో తరలించారు. కోతుల నియంత్రణకు నిత్యం చర్యలు చేపడుతామన్నారు. ప్రత్యేక వాహనంలో కోతులను అటవీ ప్రాంతంలో వదిలిపెట్టనున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు నాయకులు వారాల గణేశ్, వెంకటేశ్, సత్తయ్య, శ్రీనివాస్, గౌరీశంకర్, కృష్ణ, రాజు గౌడ్, ప్రభులింగం గౌడ్, ఒర్రె మల్లేశ్ ఉన్నారు.

# రైతులతో అవార్డు ఎంక్వైరీ: ఆర్డీవో

నర్సాపూర్, అక్టోబర్ 5: నర్సాపూర్‌లోని రైతువేదికలో ట్రిబులార్‌లో భూములు కోల్పోతున్న రైతులతో శనివారం ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అవార్డు ఎంక్వైరీ నిర్వహించారు. శివంపేట్ మండలలోని ఉసిరికపల్లి, గుండ్లపల్లి, పోతుల బొగూడ, లింగోజీగూడా రైతులతో అవార్డు ఎంక్వైరీని నిర్వహించినట్లు ఆర్డీవో తెలిపారు. రైతులు అడిగిన పలు సందేహాలకు సమాధానం ఇచ్చామన్నారు. రైతుల అభిప్రాయాలను స్వీకరించామన్నారు.

# గ్రామ సభలో ఉపాధి పనుల ప్రణాళిక




సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో శ్రీనివాసరావు

కొల్చారం, అక్టోబర్ 5: కొల్చారం ఎంపీడీవో కార్యాలయంలో అన్ని గ్రామాల పంచాయితీ సెక్రటరీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చే యేడాదికి ఉపాధి హామీ పనుల ప్రణాళిక, వన మహోత్సవ కార్యక్రమ నిర్వహణపై ఆరా తీశారు. వ్యవసాయ అనుబంధ పనులైన హార్టీ కల్చర్, పాంపాండ్, పశువుల పాకలు, చేపల కుంటలు, రైతులకు ఉపయోగ పడే పనులు ఎక్కువగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ వేణి, ఏపీవో మహిపాల్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్య దర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

**కొల్చారం గ్రామ సభలో**

కొల్చారం పంచాయతీలో ఉపాధి పనులపై 2024-25 సంవత్సరానికి ప్రణాళిక ఏర్పాటు చేసేందుకు పంచాయతీ కార్యదర్శి అంజయ్య ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. వ్యక్తిగత, సామూహికంగా లబ్ధి పొందే ఈజీఎస్ పనులను ఉపాధి హామీ సీఈ సుధాకర్ ప్రజలకు వివరించారు. పొలాల్లో నీటి కుంటలు, మట్టి కట్టలు, పూడిక తీత, గొర్రెలు, బర్రెలు, ఫౌల్ట్రీ షెడ్‌ల నిర్మాణం, రూఫ్ టాప్, ఇంకుడు గుంతలు వంటి పలు రకాల పనులను నిర్వహించి లబ్ధి పొందవచ్చన్నారు. దీనికి నవంబర్ 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# వైన్ షాప్‌లో చోరీ

నర్సాపూర్, అక్టోబర్ 5: దుండగులు వైన్ షాప్‌లో చోరీకి పాల్పడిన ఘటన నర్సాపూర్‌లో జరిగింది. ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్‌లోని బృందావనం వైన్స్‌లో శనివారం అర్ధరాత్రి దుండగులు వెనకాల గల గోడకు రంధ్రం చేసి లోనికి దూరారు. వైన్స్ షాప్‌లో నుంచి కౌంటర్‌లోని రూ.10 వేల నగదు, రూ.12 వేలు విలువ చేసే సీసీ కెమెరా డీవీఆర్ బాక్సులు దొంగలించారు. సామగ్రిని చిందరవందరగా చేసి అక్కడి నుంచి పారిపోయారు. వైన్స్ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం పేర్కొన్నారు.

# ఆపదలో అండగా స్నేహితులు



నిజాంపేట, అక్టోబర్ 5: నందిగామకు చెందిన తోటి స్నేహితురాలు సుజాత భర్త అశోక్ అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందాడు. ఈ మేరకు 1995-96 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు శనివారం సుజాతను పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ప్రభాకర్, వెంకట్‌గౌడ్, బాగయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

## వివాహితను వేధించిన వారిపై కేసు

పాపన్నపేట,అక్టోబర్ 5: వివాహితను కొంతకాలంగా వేధింపులకు గురిచేస్తున్న వ్యక్తితో పాటు అతడి అన్నపై కేసు నమోదు చేసినట్లు పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మండలంలోని అరికెల గ్రామానికి చెందిన గడీల శైనరెడ్డి అతడి అన్న శ్రీనివాస్‌రెడ్డి కొంతకాలంగా వివాహితను వేధింపులకు గురి చేస్తున్నారు. దీంతో ఆమె ఫిర్యాదు చేసిందని, ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## టెలికాం బోర్డు అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా ఆకుల రమేశ్ నియామకం



రామాయంపేట, అక్టోబర్ 5: టెలికాం బోర్డు కమిటీ మెంబర్‌గా రామాయంపేట ఉమ్మడి మండలం నందిగామ గ్రామానికి చెందిన ఏబీవీపీ నాయకుడు, బీజేపీ జిల్లా కమిటీ మెంబర్‌గా ఆకుల రమేశ్‌ను బోర్డు నియమించింది. శనివారం మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, రామాయంపేట నాయకులు వెల్మల సిద్దిరాములు, చింతల శేఖర్, వెల్మల రమేశ్, కుస్తి శంకర్ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## బీడీ కార్మికులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి: సీఐటీయూ

రామాయంపేట, అక్టోబర్ 5: అర్హులైన బీడీ కార్మికులు, నిరుపేదలకు ప్రభుత్వం డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు. శనివారం రామాయంపేటలో విలేకరులతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు మరిచి హైడ్రా పేరిట పేదల ఇండ్లను కూల్చివేస్తున్నదన్నారు. గూడులేక ఇబ్బందులకు గురవుతున్నా రేవంత్‌రెడ్డి సర్కార్ మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదన్నారు.

## భార్య పుట్టింటికి వెళ్లిందని భర్త ఆత్మహత్య

తూప్రాన్, అక్టోబర్ 5: భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రావడం లేదని మనస్తాపానికి గురై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన తూప్రాన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ శివానందం తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెంకటాయపల్లి గ్రామానికి చెందిన కిష్టారం ఎల్లేశ్ (35)కు పెళ్లై, ఇద్దరు సంతానం. అతడి భార్య యాదమ్మ కుటుంబ కలహాలతో కొన్ని నెలల క్రితం పుట్టింటికి వెళ్లింది. దీంతో మనస్తాపానికి గురైన ఎల్లేశ్ శుక్రవారం తూప్రాన్‌లోని రామాలయం వద్ద గడ్డి మందు తాగాడు. ఇది గమనించిన స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో అతడు మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివానందం తెలిపారు.